www.vimalvimarsh.com
ISSN : 2348 - 5884

# विमल-विमर्श

वार्षिक शोध–पत्रिका

A Multi-disciplinary Refereed Research Journal

Vol. 1 (Special Edition) Year : 6, 2018

## INTERNATIONAL CONFERENCE

Executive Editor
**Dr. P.K. Jayalakshmi**

Editor
**Vinay Kumar Shukla *'Vidrohi'***

Estd. 1958

**St. Joseph's College for Women (A)**
Reaccredited by NAAC with A Grade
Visakhapatnam - 530 004 (A.P.), Ph. : 0891-2558346
e-mail : sjcwvizag@gmail.com, web : www.stjosephsvizag.com

Scanned with OKEN Scanner

# విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | కళాప్రపూర్ణ ఊటుకూరి లక్ష్మీకాన్తమ్మ రచనలు-మహిళాభ్యుదయం | - ప్రొఫెసర్ వెలమల సిమ్మన్న | 1 |
| 2. | స్వరం మారుతున్న స్త్రీ వాద ఉద్యమం | - డా॥ తరపట్ల సత్యనారాయణ | 6 |
| 3. | అక్షరాల సాక్షిగా 'మంజు' ఆత్మఘోష | - డా. గుమ్మా సాంబశివరావు | 10 |
| 4. | పురుషాధిక్యతపై గళమెత్తిన స్త్రీవాదం | - డాక్టర్. రెంటపల్లి. రవీంద్రభాస్ | 14 |
| 5. | ఆచార్య కొలకలూరి ఇనాక్ కవిత్వం దళిత స్త్రీవాదం | - డా॥ యం. విజయశ్రీ | 18 |
| 6. | తెలుగునాట - స్త్రీవాద ఉద్యమాలు | - డా॥ ఎస్.హెచ్.పి కిరణ్ కుమార్ | 22 |
| 7. | స్త్రీవాద సాహిత్యం - నిన్న-నేడు-రేపు | - డాక్టర్ పి.ఉష | 26 |
| 8. | మహిళాసాధికారత డా॥ బి.ఆర్ అంబేద్కర్ | - డా॥ చదలవాడ విజయ్ కుమార్ | 29 |
| 9. | చలం నవలలు - వైవాహిక సంబంధాలు | - డా॥ వి. ఎన్. మంగాదేవి | 32 |
| 10. | సేవారంగంలో మహోన్నత స్త్రీలు | - డా॥ చామర్తి అన్నపూర్ణ | 36 |
| 11. | 'స్వేచ్ఛ' నవల - స్త్రీలు | - డా. జూరెడ్డి నిర్మల | 42 |
| 12. | విముక్త కథలు-మహిళా జాగృతి | - డా॥ అయ్యగారి సీతారత్నం | 46 |
| 13. | తెలుగు సాహిత్యంలో స్త్రీవాదం | - డా. మధుర మురళీకృష్ణ | 51 |
| 14. | దళిత స్త్రీ వాదం | - డా॥వై. విజయానంద రాజు | 54 |
| 15. | స్త్రీ పక్షపాతి శ్రీపాద | - డా॥ కె.సురేశ్ కుమార్<br>- డా॥ సిహెచ్.కిశోర్ | 59 |
| 16. | తొలితరంనాటి చైతన్యజాడలు | - డా. టి. జాన్ కిరణ్ బాబు | 63 |
| 17. | స్వాతంత్ర్యోద్యమంలో స్త్రీలు | - శ్రీ జి. శ్రీనివాస్<br>- డి. ఎస్. ప్రత్యూష | 67 |
| 18. | విలక్షణ దృక్పథాల విముక్త | - డా॥ జి. పద్మప్రియ | 71 |
| 19. | తెలుగు సాహిత్యంలో స్త్రీవాదం | - డా॥ గుంటుపల్లి గౌరి | 75 |
| 20. | స్ఫూర్తి ప్రదాతలు - చిట్టగాంగ్ విప్లవ వనితలు | - డా॥ యస్. దివిజాదేవి | 80 |
| 21. | భావ కవిత్వం - స్త్రీ జీవిత చిత్రణ | - డా ॥ పెద్దింటి ముకుందరావు | 84 |
| 22. | తెలుగు సాహిత్యంలో మహిళా సాధికారత | - శ్రీమతి నేమాని శారద | 88 |
| 23. | రంగనాయకమ్మ కథలు - స్త్రీవాద దృక్పథం | - డా. కోలా శేఖర్ | 91 |
| 24. | స్త్రీవాదకవిత్వం | - డా॥ కె. వెంకటరమణ | 96 |
| 25. | మొల్ల - స్త్రీ అభ్యుదయ కాంక్ష | - డా॥ అల్లంశెట్టి నాగజ్యోతి | 100 |
| 26. | తెలుగు నాటక సాహిత్యం - స్త్రీవాద దృక్పథం | - డా.బి.వెంకట లాల్ | 104 |
| 27. | ఉత్తరాంధ్ర స్త్రీ వాద సాహిత్యోద్యమంలో 'ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక' | - డా॥పులపర్తి శ్రీనివాసరావు | 108 |
| 28. | "ఋణానుబంధ రూపేణా" నవల-మహిళా సాధికారికత | - డా. ఒభిన్ని శ్రీహరి | 112 |
| 29. | ప్రపంచీకరణ మార్కెట్‌లో మహిళ | - డా॥ మంథని శంకర్ | 117 |

 ISSN : 2348-5884

# 18. విలక్షణ దృక్పథాల విముక్త

**డా॥ జి. పద్మప్రియ**
డి.కె. ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి
మహిళా కళాశాల, నెల్లూరు.
చరవాణి: 9177355538
**gmail -ID : gpppadma@gmail.com**

పరిచయం అవసరం లేని చిరునామా. తొలి తరపు స్త్రీ వాద రచయిత్రుల్లో విశిష్టులు, గురజాడ అభ్యుదయ పరంపర వారసత్వాన్ని అందిపుచ్చుకున్న వీరు ఓల్గాగా ప్రసిద్ధి కెక్కిన పావులూరి లలిత కుమారి గారు.

ఓల్గా అనేది స్లావిక్ స్త్రీకి ఇవ్వబడిన పాత నోర్స్ పేరు – హెల్గా నుంచి ఓల్గాగా మారింది. దీనికి మగ సమానమని అర్థం. సమాజంలో జెండర్ ఈక్వాలిటి కొరకు సాహితీ రంగంలో యుద్ధం చేసింది. చలం, కొడవంటి కుటుంబరావు మొ॥ వారి ప్రభావంలో స్త్రీ చైతన్యాంశాలుగా అనేక ప్రక్రియల్ని సృజించారు. వీరి ప్రత్యేకత సాహిత్యంలో రాజకీయ వ్యవస్థాగత మార్పులు – స్త్రీ అసమానతలకు ఎలా కారణమవుతున్నాయో వివరిస్తారు. ఆ పరంపరలో వచ్చిన విముక్తకు 1915వ సం॥ కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు లభించింది. ఇది ప్రగతిశీల సాహిత్యాన్ని గౌరవం లభించడం లాంటిదని విమర్శకుల భావన. కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు అందుకున్న రచయిత్రుల్లో వీరు 5వ వారు.

అవార్డునందుకున్న ఈ ఐదు కథల సంపుటికి ఒక ప్రత్యేకత ఉంది. రామాయణమంటే ఒక సంప్రదాయం. ఆ సంప్రదాయంలో సామాజిక ఆదర్శాలు, విలువల ప్రవాహంలో అనేక మంది ఆ వ్యవస్థ కింద నలిగిపోయారు. వాటినే స్త్రీ వాదం గుర్తించింది. ఆ గుర్తింపు ఫలితమే ఈ కథలు. పువ్వులోని దారంలో సీత చుట్టూ కథలల్లబడ్డాయి. ఆ వ్యవస్థ క్రింది నలిగిపోయిన స్త్రీల అనుభవాల ద్వారా సీత తన జీవితాన్ని నిర్దేశించుకుంది. తనను తాను వెతుకుంది. తనకుతాను మిగలడమే ఈ కథల సారాంశం. అయితే పురాణ పాత్రల్ని పునర్లిఖించడం కొత్తేమి కాదు. సాహిత్యం ప్రారంభమైన నాటి నుంచి రామాయణ, భారతాలు కథాంశాలుగా మధ్యయుగం దాకా అనేక రూపాల్ని పొందాయి. ఆధునిక కాలంలో కొందరు వాటిలోని వ్యవస్థా ధర్మాల్ని వ్యతిరేకిస్తూ కథలు రాశారు. వారిలో మొదటి వారు త్రిపురనేని రామస్వామి. అదే మార్గంలో కొ.కు. చలం, పఠాభి మొ॥ వారు అనేక ప్రయోగాలు చేశారు. ఆ మార్గంలోనే విముక్త కథా సంపుటి వచ్చినా వాటికి దీనికి చాలా అంతరం వుంది. అవి ఆనాటి పాత్రల చర్యల్ని, ధర్మాల్ని వ్యతిరేకిస్తూ కథలు రాస్తే, ఓల్గా ఆనాటి భావజాలాన్ని పాత్రలుగా మనముందుంచుతుంది. "ఒక ఎక్స్‌టెండెండ్ రియాలిటి"ని మన ముందుంచుతుంది. సందర్భం ఎంత పాతదో, అంతే కొత్తది. ఆ కథల్లోని పాత్రలు నిర్దేశించిన స్థల, కాలాల్లోకి విస్తరించి" (ముందుమాట) మనకు మార్గాన్ని నిర్దేశిస్తున్నాయి.



Scanned with OKEN Scanner

ఈ కథా సంపుటిలో ఐదు కథలున్నాయి. (1) సమాగమం, (2) మృణ్మయనాదం, (3) సైకతకుంభం, (4) విముక్త, (5) బంధితుడు. ఇందులో సీత చుట్టూ శూర్పణఖ, అహల్య, రేణుక, ఊర్మిళల కథలు అల్లబడ్డాయి. ఆ నాటి నుంచి నేటి వరకు స్త్రీల స్థితి గతుల్లో పెద్దమార్పు లేదని, దానికి నాటి, నేటి వ్యవస్థలు ఎలా దోహదం చేస్తున్నాయో చెప్తూ నాటి వ్యవస్థగతమైన పాలనాపరమైన నియమ నిబంధనల చట్టంలో స్త్రీలు ఎలా బలి అయ్యారో వివరిస్తూ వాటి నుంచి విముక్తలయ్యి చైతన్యాన్ని పొంది స్త్రీ అస్తిత్వాన్ని చాటడమే ఈ కథల ఆశయంగా కన్పిస్తుంది.

సమాగమం కథలో రామాయణంలో ప్రతి నాయికగా కన్పించే శూర్పణఖను ధీరోదాత్తగా అంతర్సౌందర్యవతిగా కన్పిస్తుంది. రాజకీయ ఎత్తుగడలకు స్త్రీలు బలికావడాన్ని ఇది నిరూపిస్తుంది. రావణుడిని యుద్ధానికి కవ్వించడానికి శూర్పణఖ ముక్కు చెవులు కోస్తే, తన చోటికే రాముడిని రప్పించి యుద్ధం చేయడానికి రావణుడు సీతను అపహరించాడు. ఇక్కడ ఒకరు ఆర్య సంరపదాయ ప్రచారకులు, ఒకరు ద్రవిడ సంప్రదాయ రక్షలు. రెండింటి రాజకీయపు ఎత్తుగడల్లో బలయింది రెండు జాతుల స్త్రీలే. ఇది ఒక కోణం.

మరో కోణం ఈ కథల్లో ప్రతి పాత్ర స్త్రీ రూపంలో మనలో ఉన్న జాడ్యల్ని, బానిస సంకెళ్ళను తెంచడానికే ప్రయత్నిస్తాయి. శూర్పణఖ తనకు తానుగా మిగలడానికి దశాబ్దాల పాటు చేసిన ప్రయత్నాన్ని వివరిస్తుంది. స్త్రీ సాఫల్యత పురుషుడి సాహచర్యంలోనే లేదంటుంది. ప్రతి స్త్రీకి స్వంత వ్యక్తిత్వం, అస్తత్వం కోరుతుంది. మనకు సంబంధించిన ప్రతి విషయంలో మనల్ని గుర్తించని ప్రతి దాని నుంచి విడివడాలంటుంది. మనం ఎలా బంధీలవుతామో సీత ద్వారా చెప్పిస్తుంది. "ఔను నేను రాముని పత్ని, పట్టమహిషిగా నా బాధ్యతలు నెరవేర్చలేక పోయాను. రామ రాజ్యానికి వారసులనైనా అందించాలిగా అంటుంది. ఇక్కడ దేనికి తాను కారకురాలు కాదు. పట్టమహిషి స్థానాన్ని అడవిలోకి వచ్చినా మర్చిపోలేదు. భర్త, రాజ్యం, వారసులు అని ఆలోచిస్తుంది. వారి కోసమే వినియోగింపబడ్డ వ్యక్తిగా తనను తాను గుర్తించుకుంటుంది. స్వతంత్ర జీవనానికి అవకాశం ఉన్నా భావదాస్యంలో సీత మగ్గిపోతుంది. అందుకే శూర్పణఖ అంటుంది. "ఎన్నడూ రాజ్యంలో ఉండక పోయినా నీ జీవితం రాజ్యంతో ఎలా ముడి పడి పోయిందో కదా సీత" అన్న శూర్పణఖ మాటల్లోని మర్మజ్ఞతను గుర్తించాలి.

పురుషుడు స్త్రీని ఎలా కట్టడి చేస్తాడో మృణ్మయనాదం వివరిస్తుంది. అహల్య గురించి రాముడే చెప్పి తన ఆలోచనల్ని సీతతో పంచుకుని చివరకు సీత ఆలోచల్ని, అభిప్రాయాల్ని స్వేచ్ఛగా చెప్పబోతుంటే "నేను నీ పక్కన ఉండగా నీ మనసింకెక్కడో ఉండకూడదు, నీ మనసు నా నుంచి ఒక్క క్షణం పక్కకు మరలినా భరించలేను" అని హృదయానికి హత్తుకుంటాడు. ఎంత తెలివైన బంధనం. ప్రతి పురుషుడు స్త్రీని తన వస్తువుగా భావిస్తాడు. ఆ వస్తువును మైల, శౌచం, పవిత్రత, అపవిత్రత, పతనం వంటి పదాల మధ్య కట్టడి చేశాడు. తనకు అనుమానం కల్గినా, తనది పరహస్తతం అని తలచినా విసిరేస్తాడు. పరీక్షకు నిలబెడతాడు. ఇక్కడ అహల్య విసిరి వేయబడ్డా గౌతముని పాదాల చెంత చేరదు. తన అస్తిత్వాన్ని

గుర్తిస్తుంది. ప్రపంచం ఏ నీతులు ధర్మాల మీద నడుసుందో వాటికి మూలాలేమిటో తెలుసుకుని జ్ఞాని మారుతుంది. గౌతమముని మిమ్మల్ని పరిత్యజించాడు కదా! అంటే నన్ను పోగట్టుకున్నాడంటుంది. సత్యా సత్యాల మార్పుని వివరిస్తుంది. సీత, రాముల ప్రేమ సత్యం అనుకున్నా రాజుగా సమాజానికి తలవొగ్గి సీతను పరీక్షకు నిలబెట్టితుంది. సీత ఇక్కడ రామునికోసం అగ్ని పరీక్షలో నిలబడుతుంది. రాముడికోసం వారసుల్ని తయారు చేస్తుంది. నేటికీ ఈ పరిస్థితి కొనసాగుతూనే వుంది. భర్తల కోసం భార్యలు సమిధలు కావడం. అందుకే అహల్య చేత సీత రూపంలో మనకు ఒక సందేశాన్నందిస్తుందీ కథ. రాముని కోసం కాక నీ కోసం నువ్వు నిర్ణయాలు తీసునే వరకూ యిది నిన్ను వెంటాడుతూనే వుంటుంది “సీతా! నువ్వున్నావు. బాధ అనుభవిస్తున్నావు. ఎవరికోసమో అనుభవిస్తున్నావని అనుకుంటున్నావు. ఎవరికోసమో కర్తవ్యాన్ని పాలించావని అనుకుంటున్నావు. నీ ధైర్యం, మనో నిబ్బరం అన్నీ పూర్తిగా యితరులకిచ్చావు. నీ కోసం యేం మిగుల్చుకున్నావు?” అని ఓల్గాగారు మనకు ప్రశ్నరూపంలో మార్గనిర్దేశాన్నందిస్తున్నారు.

పురుషుల ఆగ్రహాలకు స్త్రీలు బలియ్యే విధానాన్ని మృణయ నాదం చూపుతుంది. అందుకే సగం తల తెగిన తర్వాత నా భర్తకు కోపం తగ్గి పరుశురాముడిని ఆగమన్నాడు. ఇప్పటికీ ఈ పరిస్థితి కొనసాగుతూనే వుంది. “మనసా, వాచా, కర్మణా సేవించిన భర్త ఆయన పట్ల నా పాతివ్రత్యం, పది నెలలు మోసి కని పెంచిన కుమారుడు - నా మాతృత్వం, నా ఏకాగ్రతకు ఫలితం నా విద్య - ఈ యిసుక కుండ. ఈ మూడు ఒకటే అల్ప కారణాలతో చిన్నా భిన్నమవుతాయి. జీవితం కత్తి అంచున వేలాడుతుంది”. ఎంత చక్కని వాస్తవం. భర్త తప్ప స్త్రీకి వేరే ప్రపంచం ఉందా? మాతృత్వం కంటే పరమార్థం స్త్రీలకేముంది? మీ అనుభవంలో అందరికీ ఉపదేశం చేయడం....” అన్న మనలాంటి సీతకు రేణుకిచ్చిన జవాబు “భర్త తప్ప వేరే ప్రపంచం లేదనుకుంటారు స్త్రీలు. నిజమే కానీ ఏదో ఒక రోజు భర్త తన ప్రపంచంలో నీకు చోటు లేదంటాడు. అపుడు మనకు ఏ ఆధారం వుంది. పుత్రులకు జన్మినివ్వటమే గమ్యమనుకుంటాము. ఆ పుత్రులు పురుషుల వంశాంకురాలై మనం గ్రహించే లోపే మన చేయి వదిలి తండ్రి ఆధీనంలోకి వెళ్తారు....” అని ఆర్ష ధర్మాన్ని వ్యతిరేకిస్తున్న రేణుకను వివాహ వ్యవస్థ లేక పోతే సృష్టి ఆగిపోదా? అన్న సీత ప్రశ్నకు ప్రకృతి ఆగిపోయిందా? అని ప్రశ్నిస్తుంది. అది అనాగరికం. ప్రశ్నకు ప్రకృతి ఆగిపోయిందా? అని ప్రశ్నిస్తుంది. అది అనాగరికం అన్న సీతను, పశువులపై, ప్రకృతిపై అంత చిన్న చూపు పనికి రాదంటుంది. నియమాలు మం నిర్దేశించుకున్నవి. మన స్వేచ్ఛకు, ఉనికి భంగం కల్గిస్తే వాటిని దాటాలంటుంది రేణుక రూపంలో ఓల్గా గారు.

ఈ కథా సంపుటిలో తల మానికమైనది విముక్త కథ. ఊర్మిళ పద్నాలుగేళ్ళ తప: ఫలసారం మనకందిస్తుంది. ఈ వ్యవస్థలోని అనర్థాలకు అధికారమని గుర్తిస్తుంది. అధికారాన్ని తీసుకో, అధికారాన్ని వదులుకో, అప్పుడు నీకు నువ్వు చెందుతావు దక్కుతావు” అంటుంది ఊర్మిళ. మనల్ని కాదన్న వారిపై మమకారపు అధికరాన్ని వదులు కోవాలంటుంది. మన ప్రేమను కాంక్షించని వారికి ప్రేమను పంచితే మిగిలేది దు:ఖమని వివరిస్తుంది. అశ్వమేథ యాగంలో శ్రీరాముడి ప్రక్కన ఎవరు కూర్చుంటారు? అనే



Scanned with OKEN Scanner

ప్రశ్నకు సీతకు రారాకూడదంటుంది. అది రాముని సమస్య నీది కాదంటుంది. మనకు ఎదుటి వారి మధ్యగల అనుబంధాలను పొరలు పొరలుగా విప్పి చూడాలందటుంది. "నా పిల్లల్ని చూడవా"? అన్న సీతతో నా కోసం వచ్చినప్పుడు చూస్తాననడంలో మనల్ని కావాలని వచ్చిన వారికే మనం ప్రేమను పంచాలి. అవసరమున్నా లేక పోయిన మన ప్రేమను వారికి పంచి వారు మనల్ని గుర్తించడం లేదని దు:ఖించడం సరికాదంటుంది. మనపై అధికారాన్ని ఎవరికీ ఇవ్వద్దనే సందేశాన్ని ఇస్తుంది.

ఈ కథా సంపుటిలో నాలుగు కథలూ స్త్రీలకు సంబంధించినవే కాని, చివరి కథ రాముడికి చెందినది. మానవుడు ఏర్పరచుకున్న సమాజిక కట్టుబాట్లు కాల ధర్మాలై ఒక మనిషిని ఎలా చిత్ర వధ చేస్తాయో వివరిస్తాయి. చివరకు దేవుడిలా పూజించబడే రాముడు కూడా వాటికి బంధీ అయి విముక్తుడు కాలేక పోతాడు, ఆర్య సంప్రదాయ రక్షణకు, ధర్మ రక్షణకు రాముడిని కాపాడ్డానికి సీత అగ్ని ప్రవేశం చేసింది. నేడు ఆరాజ్య ధర్మం కోసం సీతను వదిలాడే కాని, రాజ్యంపై అధికారాన్ని వదులుకోలేక పోయాడు. ప్రథమ కుమారునికే రాజ్యాధికార సంప్రదాయం అనే ధర్మం నరనరాన జీర్ణించుకుని జీవిత పర్యంతం దు:ఖాగ్నిలో కాలిపోయాడు. రాముడు సీతను ఎంత ప్రేమించిన కాలధర్మాల ముందు తలనొగ్గాడే కాని ఆ సంప్రదాయము దాటలేదు. దాటి ఉంటే సీత దక్కేది. మనశ్శాంతి లభించేది.

తెలిసిన కథల ద్వారా స్త్రీ జీవితాల్లో దాక్కొన్న చీకటి కోణాల్ని స్పృశించారు. తెలిసిన విషయాలలో మొదలు పెట్టి తెలియని విషయాల వైపు మనల్ని పయనింప జేసి చైతన్య కాంతితో మార్గ నిర్దేశం చేశారు. ఇక్కడ ఏ పాశ్చాత్య ధోరణులు వినిపించవు. ఏ బూర్జువాతత్త్వం కన్పించదు. విలక్షణమైన ఆలోచన, దృష్టితో ప్రతి పాత్రను అవగతం చేసుకొని నాటి నుంచి నేటి వరకు గల స్త్రీల సమస్యల్ని చిత్రిస్తూ స్త్రీలంతా ఒక సమూహంగా వాటినెలా అధిగమించాలో దారిచూపారు. తన మాటలతోనే దీన్ని ముగించుదాం.

"ఈ కథలు వర్తమాన సమాజంలో స్త్రీల వేదనలకు ప్రాతినిధ్యం వహించే కథలు కూడా. ఇవాల్టి సమాజంలో అనేక ఆంక్షలకు అవమానాలకు, హింసలకూ గుర్రై వాటినధిగమించి లేస్తున్న స్త్రీలు కొందరైతే, వాటిలోనే కూరుకు పోయి వాటిని దాటలేక దాటలేని తెలియనే నానా యాతనలు పడుతున్న స్త్రీలెందరో...." వారి కోసమే ఈ కథలు.

* * *